పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

కడప: ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. సావిత్రి పిలుపునిచ్చారు. ప్రత్యేక క్యాంపులో భాగంగా ఆదివారం కడప నగరం శివానందపురం లోని వివిధ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. చెట్ల ప్రాముఖ్యతను పరిసర ప్రాంతాలలోని ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు. విపరీతంగా పెరిగి పోతున్న ఉష్ణోగ్రతలను తగ్గించడంలో మొక్కలు ప్రధాన పాత్రను పోషిస్తాయని, మానవ మనుగడని కొనసాగించడంలో మొక్కలు ప్రధానమైనవని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక దినాలలో మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వట్టి పసుపు తయారీ పనులు ముమ్మరం

ఉడికించిన పసుపును ఆరబెడుతున్న కూలీ

- యంత్రాలతో ఉడకబెడుతున్న రైతన్నలు
- మరింత దయనీయంగా పచ్చి పసుపు ధరలు
- ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు మొగ్గు

ప్రజాశక్తి-చాపాడు

రైతు బంగారంగా పేర్కొంటున్న పసుపు పంట నూర్పిడిని పూర్తి చేసిన రైతున్నలు వట్టి పసుపుగా మార్చేందుకు పనులు ముమ్మరం చేశారు. పసుపు పంటను ఉడికించేందుకు కూలీలు, సామగ్రి, ఇందన ఖర్చులు అధికమవ్వడంతో ఈ ఏడాది రైతులు అధికంగా యంత్రాలను ఉపయోగిస్తున్నారు. యంత్రం ద్వారా ఒకే సారి మూడు పుట్ల వరకు పచ్చి పసుపును ఉడికించే వెసలుబాటు ఉంటుందని తద్వారా పని సులభం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. యంత్రానికి ఒక రౌండ్‌కు రూ.700 బాడుగ చెల్లించాల్సి వస్తుంది.. వేడి చేసేందుకు కావాల్సిన కలప, రబ్బర్ టైర్లు మాత్రం రైతులు సమకూర్చాల్సి ఉంది. యంత్రం ద్వారా ఉడికించిన పసుపు త్వరగా ఎండు పసుపుగా మారుతుందని రైతులు చెబతున్నారు. గతంలో

యంత్రం ద్వారా పసుపును ఉడకబెడుతున్న కూలీలు

ఎకరా పోలంలోని పసుపును ఉడికించేందుకు రెండు మూడు రోజుల సమయం పట్టేది. ప్రస్తుతం యంత్రం ద్వారా 4గంటలలోనే పూర్తి అవుతుందని రైతులు తెలుపుతున్నారు. ఎండు పసుపుకు గిట్టుబాటు ధర ప్రస్తుతం రూ.6850 మాత్రమే ఉందని రైతులు దిగాలు చెందుతున్నారు. పచ్చి పసుపు ధరలు మరి దయనీయంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టి పసుపు ధర కేవలం రూ.5వేలు మాత్రమే పలుకుతున్నాయని రైతులు వట్టి పసుపుగా మార్చేందుకే ఇష్టపడుతున్నారు. గిట్టుబాటు ధర ప్రస్తుతం ఉన్న దిగుబడికి క్వింటా రూ.10వేలకు పైగా నిర్ణయించాలని కొరుతున్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా నామమాత్రంగా ఉన్నట్లు రైతులు వాపోతున్నారు. మండల పరిధిలో సుమారుగా 160 హెక్టార్లలో పసుపు పంటను రైతులు సాగుచేశారు. చాపాడు, సీతారామాపురం, అల్లాడుపల్లె, చిన్నగురువలూరు, పెద్దగురువలూరు, లక్ష్మీపేట, కేతవరం గ్రామాల పరిధిలో పసుపు పంటను ఉడకబెడుతున్నారు. ఎకరాకు 25 పుట్ల వరకు దిగుబడి వస్తున్నది. పసుపు పంట సాగుకు ఎకరాకు రూ.70వేల నుండి రూ.1లక్ష వరకు ఖర్చులు అయ్యాయని రైతులు వాపోయారు. ఎడాది పంట కావడంతో విత్తనం కొనుగోలు దగ్గర నుండి సాగు, కూలీలు, ఎరువులు, మందులు కలిపి అధికంగా ఖర్చులు అవుతున్నాయని వారు చెబుతున్నారు. మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, బి.మఠం మండలాల్లో 800 హెక్టార్లలో పసుపు పంటను రైతులు సాగుచేశారు. మైదుకూరు మండలంలో సాగైన 420హెక్టార్లలోని పసుపు పంటను రైతులు విత్తన పసుపుకోసం దుక్కిళ్ళు సాగించలేదు. ఏప్రిల్ చివరి వారంలో, మే నెలల్లో దుక్కిళ్ళు సాగిస్తారు. పసుపు ధరలు కడప మార్కెట్‌లో కంటే మహారాష్ట్ర శాంగ్లీ మార్కెట్‌లో రూ.వెయ్యి ఎక్కువగా ధరలు పలుకుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

అచ్చెన్న మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

నిరసనలో అఖిలపక్ష, ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

పశుసంవర్ధక శాఖ పాలి క్లినిక్ ఉపసంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ సి.అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని అఖిల పక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డ కడపలోని జిల్లా పశు సంవర్ధకశాఖలో డిప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్న దళిత ఉద్యోగి అచ్చెన్న అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని పేర్కొన్నారు. 13 రోజుల కిందట అదృశ్యమైన అచ్చెన్న శుక్రవారం అన్నమయ్య జిల్లాలో శవమై కనిపించాడని తెలిపారు. డిడి మృతిపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని చెప్పారు. పశు సంవర్ధకశాఖలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బందికి, అచ్చెన్నకు శాఖాపరమైన సమస్యలున్నాయని, ఈ నేపథ్యంలో తన తండ్రి ఈనెల 12 నుంచి కన్పించడం లేదని మృతుని కుమారుడు క్లింటన్ చక్రవర్తి ఈ నెల 14న కడప వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసుల స్పందించలేదన్నారు. అదృశ్యమైన అచ్చెన్న ఈనెల 24న శవమై తేలడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ హత్య అని ఆరోపించారు. పశువైద్యశాలలో డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్నకు ఏడీలు శ్రీధర్ లింగారెడ్డి, సుధీర్ నాథ్ బెనర్జీ, సుభాష్ చంద్రబోస్ శాఖపరంగా సహకరించకపోగా, తనకు వ్యతిరేకంగా మాట్లాడుతూ, వివక్షత చూపుతూ, మానసికంగా వేదించేవారని చెప్పారు. ఉన్నత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే ఓ దళిత అధికారి ప్రాణాలు కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాల ఆవరణలోనే పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టరు కార్యాలయం ఉందని, ఇక్కడ డీడీలు, ఇతర అధికారుల మధ్య దాదాపు ఎనిమిది నెలలుగా వివాదం జరుగుతోందని చెప్పారు. ఈ విషయంపై శాఖ అధికారులు ఒకరిపై మరొకరు కలెక్టర్, ఎస్‌పికి ఫిర్యాదు చేసుకుంటున్నా జిల్లా యంత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వాపోయారు. డిడి అచ్చన్న తన కింది స్థాయి అధికారుల వైఖరిపై శాఖపరంగా సరెండర్ చేసినప్పటికీ, ప్రభుత్వం తిరిగి అదే స్థానాలలో విధులు నిర్వహించే విధంగా

ఆందోళన నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

అనుమతులు జారీ చేయడమే కాకుండా, డీడీ అచ్చెన్నను సస్పెండ్ చేస్తూ ఆ స్థానంలో జెడి శారదమ్మకు ఉన్నతాధికారులు అదనపు బాధ్యత ఇవ్వడం ప్రభుత్వం అగ్రవర్ణ దురహంకారం బయటపడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన దళిత, బడుగు, బలహీన వర్గాలపై హింసను ప్రేరేపిస్తోందన్నారు. ఇటీవల కాలంలో దళిత డాక్టర్ సుధాకర్ పై ప్రభుత్వ వేధింపులకు తాళలేక గుండెపోటుతో మరణించిన ఘటన మరవకముందే పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న డాక్టర్ సి. అచ్చన్న మరణం తీరని దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అచ్చెన మృతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి. చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, బిసి మహాసభ నాయకులు అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి గురప్ప, ఆప్ నేత డాక్టర్ శ్రీనివాసులు, లోక్‌సత్తా కృష్ణ, జనసేన గౌస్ బాషా, హేతువాద సంఘం సి.ఆర్.వి. ప్రసాద్‌రావు, ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, ఎఐటియుసి నాగ సుబ్బారెడ్డి, వేణుగోపాల్, బాదుల్లా, పి. చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం, డి హెచ్ పి ఎస్ మునయ్య, సావంత్ సుధాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, దస్తగిరి రెడ్డి, ఇన్సాఫ్ మైనుద్దీన్, హుస్సేన్, పకీరప్ప పాల్గొన్నారు.

సమాజ ప్రతిబింబాలు 'సీమ' నాటకాలు

ప్రజాశక్తి కడప అర్బన్

సమకాలీన సమాజ ప్రతిబింబాలు రాయలసీమ నాటకాలని, పలు సామాజిక సమస్యలను ఇతివృత్తాలుగా చేసుకొని రాయలసీమ నాటకకర్తలు ప్రజోపయోగకరమైన అనేక నాటకాలను, నాటికలను రచించారని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థి ఓబిలి వెంకటయ్య అన్నారు. ఆదివారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 118వ సదస్సు నిర్వహించారు. 'రాయలసీమ సాంఘిక నాటకాలు' (1950 నుండి 2000 వరకు) అనే అంశంపై ఆయన ప్రసంగించారు. రాయలసీమలో తొలి సాంఘిక నాటకం వృద్ధిమూల సంవాదం అని, దుర్భాక రాజశేఖర శతావధాని వడ్డీల వల్ల ప్రజలు పడుతున్న పాట్లను చిత్రిస్తూ ఈ నాటకాన్ని రాశారన్నారు. 1952లో ఆచార్య జీరెడ్డి చెన్నారెడ్డి అయోగ్యుల పాలనలోని ఇబ్బందులను, అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాలలు నాశనం కావడాన్ని ఇతివృత్తంగా చేసుకొని 'ప్రెసిడెంటు', 'పల్లెటూరి బడి' అనే నాటికలను రచించారన్నారు. 1958లో రా.రా (రాచమల్లు రామచంద్రారెడ్డి) సామాజిక చైతన్యంతో సగటు మనిషి ఆకలిబాధలు తీరుతాయంటూ 'అన్నంపెట్టని చదువు' అనే బాలల నాటికను, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పేర్కొంటూ అనేక సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ 'ఏది గర్వకారణం', బుద్ధుని శిష్యుడు ఆనందుని ప్రధానపాత్రగా చేసుకొని 'కర్మశీలి' అనే నాటికలను రాశారన్నారు. కార్యక్రమ ప్రారంభంలో వైవీయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి, తెలుగుశాఖ అధ్యాపకులు ఆచార్య పి.రమాదేవి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు, ఎన్.రమేష్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ కలసి వక్త ఓబిలి వెంకటయ్యను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, డాక్టర్ ఎస్.రాజ గోపాల్ రెడ్డి, డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కె.రాజారెడ్డి, రామసుబ్బయ్య, కొత్తపల్లి రామా ంజనేయులు, నాగన్న, సాయిబాబా, వైవీయూ తెలుగుశాఖ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

బలిజ వర్గీయులంతా ఏకతాటిపైకి రావాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

బిసి రిజర్వేషన్ల సాధనే అంతిమ లక్ష్యంగా బలిజ వర్గీయులంతా సంఘటిత శక్తిగా మారాలని కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు జి. వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శంకరాపురంలోని కాపు సంక్షేమ సేన జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని బలిజ వర్గీయులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలనే ధ్యేయంతో పలు బలిజ సంఘాలు ఎంతగానో ప్రేరేపిస్తున్నాయని చెప్పారు. అనుకున్న గమ్యాన్ని చేరుకోవడంలో సఫలీకృతం కాలేకపోయారన్నారు. ముఖ్యంగా రాజ్యాధికారం సాధించుకుందాం అనే తపన లేకపోవడంతోనే నేటికీ అణగారిన వర్గాలుగానే సమాజంలో బతుకుతున్నామన్నారు. ఇప్పటికైనా బలిజ వర్గీయులు భేదాలు విడనాడి సాటి అణగారిన వర్గాలతో సఖ్యతగా స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. సమావేశంలో కాపు సంక్షేమ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ మస్తాన్ రాయల్, శెట్టి నారాయణ, యువ నాయకులు బి.టెక్ బాబు, పోల్దా శ్రీనివాసులు, చలపతి, తమ్మిశెట్టి దాసరి బాబురావు, పిడుగు సుబ్బరాయుడు, సమ్మెట సత్యనారాయణ, మస్తాన్, శంకర్, మురళి, బాల, పలువురు సేన నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న రమణధకులు, అధ్యాపకులు, విద్యార్థులు వస్తున్నారని పేర్కొన్నారు.

రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడం సిగ్గుచేటు

ప్రజాశక్తి - కడప

నిరసన వ్యక్తం చేస్తున్న పాలగిరి శివ, కాంగ్రెస్ నాయకులు

భారతదేశంలో మోడీ ప్రభుత్వం భారత దేశ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పాలన సాగించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ అన్నారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ విభాగం ఆధ్వర్యంలో 'సేవ్ నేషన్ - సేవ్ డెమోక్రసీ' అన్న నినాదంతో కొత్త ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపాలగిరి శివ మాట్లాడుతూ ఈరోజు భారతదేశ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది మోడీ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ హక్కులను, ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు బనాయించడం దారుణమని అన్నారు. మోడీ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు రక్షణ కరువైందన్నారు. బిజెపి చేసిన తప్పులను పార్లమెంటులో రాహుల్ గాంధీ ఎత్తి చూపుతుంటే ఆయన గొంతును అనగా తొక్కడం సిగ్గుచేటు అన్నారు. 2024లో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ,కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్, రాష్ట్ర అర్‌టిఐ చైర్మన్ లక్ష్మయ్య , ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, నగర నాయకులు ఫరూక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపురం ఓబులేసు, జోసెఫ్, వంశీ, కిరణ్, హ్యూమన్ రైట్స్ జిల్లా ఉప అధ్యక్షులు చంద్ర, నాయకులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

బద్వేలు : మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు నిర్వహించబోయే ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనలో ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలకు పెంచాలని, కనీస పింఛను రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేబర్ కోర్టు రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ స్కీం వర్కర్లకు డైలీ వేస్, కాంట్రిబ్యూటరీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. ౖతులకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని, కేరళ తరహా రుణమాఫీ రద్దు చేయాలని, రైతులకు ఎరువులు సబ్సిడీ పెంచాలని చెప్పారు. విద్యుత్ సవర్ణ బిల్లు 2022 రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రూ. 2 లక్షల కోట్లు పెంచాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలుదారు సంఘం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ నాయకులు గంగనపల్లి నాగార్జున, ఎస్.కె. మస్తాన్ షరీఫ్, మల్లికార్జున, వృత్తిదారుల సంఘం నాయకులు పొంగూరు నాగరాజు, సుబ్బరాయుడు ,మహిళా సంఘం నాయకురాలు బాలమ్మ, సిఐటియు నాయకులు సుంకు రవి, కాలువ శివకుమార్, రాజగోపాల్, శ్రీనివాసులు, గంప సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం

కడప అర్బన్ : మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా యువత ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారవుతారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. కార్యక్రమంలో చిన్న, వెంకట సురేంద్ర, బోరెడ్డి నాగేంద్ర, దేవకుమార్, రాజేష్, చంటి, జానీ, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, బ్రహ్మ నాయక్, శివ ప్రసాద్, కరీముల్లా, రాజశేఖర్, శివ చరణ్, సితార చెర్రీ, దివ్య కుమారి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో 'ఇదేమి ఖర్మ'

కడప అర్బన్ : నగరంలోని 47వ డివిజన్‌లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఇంటికీ, ప్రతిగడపకీ వెళుతున్నామని చెప్పారు. మళ్లీ చంద్రబాబు సీఎం కావాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. గతంలో ముఖ్యంగా రంజాన్ తోఫా, సంక్రాంతి తోఫా, క్రిస్మస్ తోఫా ఇలా అనేక పండగలకు అనేక విధాలుగా ప్రజలకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చినప్పటి నుంచి విద్యుత్ , ఆర్టీసీ బస్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు ఇష్టారాజ్యంగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, లాయర్ శివ శంకర్ రెడ్డి, మేకల వెంకటేష్ యాదవ్, కొండా సుబ్బయ్య, కోయిలకుంట్ల శ్రీనివాసులు, గాజులపల్లె రాఘవ, బత్తల శ్రీనివాసులు, మల్లికార్జున, మురికి నాటి అంజి, మురికి నాటి సునీత, రామరాజు పల్లె సుధాకర్ యాదవ్, బి, వెంకటేష్, బండి జయశంకర్, మృత్యుంజయ కుంట శివ, బుర్రి రెడ్డయ్య యాదవ్, రమేష్ బాబు, వరద కళావతి, నాదెళ్ల దస్తగిరి, జిలాని బాషా పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో 'ఇదేమి ఖర్మ' నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

లా కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.ఆర్. నాయక్

జిల్లాలో విద్యార్థుల నుంచి అధిక పరిక్ష ఫీజులు వసూలు చేస్తున్న లా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం .ఆర్.నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొన్ని లా కళాశాలలు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూ.10 వేల నుంచి రూ. 13 వేలు ఫీజులు కేటాయిస్తే లా కళాశాలలో మాత్రం ఇష్టం వచ్చినట్లు రూ.25 వేల నుంచి రూ.40వేలు వసూలు చేస్తూ, సెమిసర్, పరీక్ష పీజులు, రూ.1050 ఉంటే రూ. 1500 నుంచి రూ.2000వరకు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు కళాశాలకు రాకపోయినా పరవాలేదు, సీటు సాధిస్తే చివరికి కళాశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెండు తోందన్నారు. తక్షణమే లా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ వైవీయూ నాయకురాలు సోని, దీప పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

కడప : ఆర్‌కె నగర్‌లోని హెబ్రోన్ చర్చిలో ఏప్రిల్ 3 4 తేదీలలో పరిశుద్ధ అగ్ని పండుగ నిర్వహించనున్నారు ఇందులో భాగంగా ఆదివారం 'పరిశుద్ధ అగ్ని పండుగ' కరపత్రాలను హెచ్ బి కాలనీలో గల ప్రార్థన మందిరంలో బిషప్ వి. పి. ఫిలిప్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెనూ పాటించని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

పోరుమామిళ్ల : మెనూ పాటించకుండా అక్రమ సంపాదనకు పాల్పడుతున్న వార్డెన్ మోహన్‌ను సస్పెండ్ చెయ్యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగి ఆరు రోజులు అవుతున్న అధికారులు పట్టించుకోలేదన్నారు. అధికారులు తూతూ మంత్రంగా తనిఖీ చేసి వెళ్తున్నారే తప్ప వార్డెన్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో గత ఆదివారం ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించిందని, 90 మంది విద్యార్థులు ఉన్నారని, సక్రమంగా మెనూ ప్రకారం పెట్టడం లేదని పేర్కొన్నారు. విద్యార్థులకి సరైన వసతులు కూడా కల్పించకపోవడం దారుణమని వాపోయారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులను సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు నారిపోగు భాను ప్రకాష్, మండల నాయకులు శివ,చెన్న కృష్ణ, భాస్కర్, ప్రసాద్, చరణ్, పృధ్వీ, విద్యార్థుల పాల్గొన్నారు.

ఓబాయపల్లిలో డ్రెయినేజీ ఏర్పాటు

వల్లూరు : మండలంలోని అక్షింతల ఓబాయపల్లిలో సర్పంచ్ డ్రెయినేజీ కాలువను ఏర్పాటు చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని అక్షింతల ఓబాయపల్లిలో వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీళ్ల నిలవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారి ఇబ్బందులను గమనించి డ్రెయినేజీని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు కాల్వలో చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాడిగొట్ల అమర్నాథ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోపాలను సవరించాలి : ఎస్‌టియు

కడప అర్బన్ : ప్రభుత్వం ప్రతిపాదించిన మున్సిపల్ ఎడ్యుకేషనల్ సర్వీస్ యూనిఫైడ్ డ్రాఫ్ట్ రూల్స్‌ని లోపాలను సవరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ టి.రవిశంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వీవీఆర్ ఎస్‌టియు భవన్‌లో మునిసిపల్ ఎడ్యుకేషనల్ సర్వీస్ యూనిఫైడ్ డ్రాఫ్ట్ రూల్స్‌పై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్‌కు జిల్లాలోని కార్పొరేషన్‌కు ఒక యూనిట్ గా, మునిసిపాలిటీని ఒక యూనిట్ గా పరిగణించాలన్నారు. ఎన్నో కష్టాలు, నష్టాలు, ఎదుర్కొని మున్సిపాల్టీల్లో స్థిరపడిన ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసేలా జిల్లా యూనిట్‌గా ప్రతిపాదించడం సరికాదన్నారు. డ్రాఫ్ట్ రూల్స్‌లో మున్సిపల్ టీచర్ల ఉద్యోగోన్నతల విషయంపై స్పష్టమైన విధానాన్ని పేర్కొనలేదన్నారు. దీన్ని పరిశీలించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రకార్యదర్శి ఎస్ఎండి ఇలియాస్ బాష మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు 2010 నుంచి సి ఎస్ఎస్‌లో జమ అయిన పిఎఫ్, డిఎ బకాయిలను సిపిఎస్ ఉద్యోగులకు నగదుగా చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చారు. దాదాపు ప్రతి ఉద్యోగికి రెండు నుంచి మూడు లక్షల వరకు రావాల్సి ఉందని చెప్పారు.

స్కిల్డ్ క్రిమినల్ చంద్రబాబు

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న సురేష్ బాబు

స్కిల్డ్ క్రిమినల్ చంద్రబాబు నాయుడు అని వైసిపి జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కామ్‌లు చేసి ప్రజల సొమ్ము దోచేయడంలో నంబర్ వన్ చంద్రబాబు అని విమర్శించారు. అందుకు ఉదాహరనే టీడీపీ హయంలో యువతకు ఉపాధి శిక్షణ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కాం అన్నారు. సిమెన్స్ కంపెనీ పేరుతో చంద్రబాబు అండ్ - కో రూ. 371 కోట్లు దోచుకున్నారు అని తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాల వృద్ధి పై శిక్షణ ఇస్తామని మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసమని సిమెన్స్ వాటా రూ. 3300 కోట్లు కాగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వాట మింగడానికి చంద్రబాబు తన షెల్ కంపెనీ ద్వారా ఒప్పందం చేసుకున్నారన్నారని తెలిపారు. ఈ ఒప్పంద ప్రకారం 90 శాతం ఖర్చు సిమెంట్స్ కంపెనీ మిగిలిన 10 శాతం రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. చంద్రబాబు తన బినామీల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 371 కోట్లను ఒకేసారి విడుదల చేశారు. సిమెన్స్ కంపెనీ ఉపాధి శిక్షణ కోసం ఒప్పందం చేసుకున్న తన షెల్ కంపెనీల ద్వారా ఈ డబ్బును చంద్రబాబు తన ఖాతాలో జమ చేసుకున్నారు అన్నారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్పొరేటర్ రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు మనోజ్ కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

31న కడపకు చంద్రబాబు రాక

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 31న కడప రానున్నారు. పార్టీ సంస్థాగత సమావేశాల్లో భాగంగా 31న జోన్-5 పరిధిలోని జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో కడపలో సమావేశమవుతారు. ఈనెల 29న హైదరాబాద్‌లో టిడిపి వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించనున్నారు. మరుసటి రోజు విశ్రాంతి తీసుకుని, నేరుగా కడపకు రానున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

నలుగురికి సిఎంఆర్‌ఎఫ్ నిధులు అందజేత

ప్రజాశక్తి - కడప

స్థానిక ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష తన నివాస ఆదివారం ప్రభుత్వం నుంచి నలుగురికి మంజూరైన రూ. 18.28 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ నిధులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి లక్షలాది మందికి సిఎం జగన్ ప్రాణదాతగా మారారని తెలిపారు. అందులో భాగంగానే నలుగురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రితోపాటు నగం వైసిపి అధ్యక్షులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, వైసిపి నాయకులు, నాయకురాలు పాల్గొన్నారు.

నేటి నుంచి వైవీయూలో మిషన్ లెర్నింగ్‌పై సెమినార్

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ నెల 27, 28 తేదీల్లో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మిషన్ లెర్నింగ్ , డీప్ లర్నింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి, కన్వీనర్ డాక్టర్ రెడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సెమినార్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ విసి ఆచార్య జింక రంగా జనార్ధన్, గౌరవ అతిథులుగా పీజీ కళాశాల ప్రిన్సిపల్ కె . కృష్ణారెడ్డి, రిజిస్టర్ ఆచార్య వై పి వెంకటసుబ్బయ్య, ఉప ప్రధానాచార్యులు టి శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- వల్లూరు

కడప నగరం ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీరసుదర్శన్ రెడ్డి, ఎస్‌వి సిఎంఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నాగేంద్ర ఆధ్వర్యంలో మండలంలోని కొప్పోలిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కడప నగరం నుంచి వచ్చిన వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు సేవలందించారు. సుమారు 280 మందికి పైగా రోగును పరీక్షించి వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న డాక్టర్ సుదర్శన్‌రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు శ్రీనివాసులు ,షరీఫ్, ఏటి కాశిరెడ్డి, డాక్టర్ల బృందం డాక్టర్ రెహమాన్ ఖాన్, డాక్టర్ కార్తీక్, విశ్వనాథ్, గ్రామ పెద్దలు ఓబుల్ రెడ్డి, పెద్ద కాశిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సాయి, అబ్దుల్ రసూల్, చిట్టిబాబు, సర్దార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సదస్సులో ఐక్యత చాటుతున్న బిసి నాయకులు

రాజ్యాంగ హక్కులే అస్త్రంగా పోరాడాలి

- బిసి జనగణన సదస్సులో ప్రొఫెసర్ ఖాసిం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తరతరాలుగా ఆధిపత్య వ్యవస్థల కింద నలిగిపోయిన బిసి కులాలు మేల్కొని కులగణన కోసం ఉద్యమిస్తే అసమానతలు తొలగిపోతాయని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో ఆదివారం బిసి సమైక్య ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో బిసి జనగణనపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు బిసి సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులనే అస్త్రంగా చేసుకొని బిసిలు రాజ్యాధికార లక్ష్యం పోరాడాలన్నారు. భారత పార్లమెంటును ఇప్పటి వరకు పరిపాలించిన వారిలో రెండు శాతం జనాభా ఉన్నవారు 12 మంది ప్రధానులుగా పని చేశారన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలు అగ్రకులాల కావడంతో బిసిల కులగణనపై చిత్తశుద్ధిలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. సామాజిక కార్యకర్త డాక్టర్ మల్లెల భాస్కర్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి వ్యవస్థలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించడమే రిజర్వేషన్ల లక్ష్యమన్నారు. సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రెండు కులాల చేతుల్లో రాజ్యాధికారం ఉందన్నారు. దీన్ని మార్చాలంటే బిసి జనగణన ఉద్యమంతోనే మార్పు ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సమాఖ్య సహా అధ్యక్షులు సందు శివనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గొడుగు గుర్రప్ప, ప్రధాన కార్యదర్శి బివి రాజు, కోశాధికారి కృష్ణయ్య యాదవ్, కాలే దేవానంద్, మండపం అధ్యక్షులు అవ్వారు తాండవకృష్ణ, రాష్ట్ర బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు నూకాలమ్మ, ఆవుల నరసింహారావు, గురుమూర్తి యాదవ్, కొండపల్లి శేషగిరి పాల్గొన్నారు.

బిసిల అభివృద్ధికి కృషి చేయాలి

గురుమూర్తిని సన్మానిస్తున్న బిసి సంఘం నాయకులు

జమ్మలమడుగు రూరల్ : బిసిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, ఆ మేరకు బిసిల కుల గణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి.గురు మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో జాతీయ బిసి సంక్షే సంఘంలో గురుమూర్తి యాదవ్‌ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ ప్రధాన కార్యదర్శిగా తనను గౌర వించడం చాలా సంతోషమన్నారు. బిసి ఐక్యతకు, అభివృద్ధికి తన వంతు సహ కారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకాలమ్మ, రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసిం హారావు యాదవ్, బిసి సమాఖ్య సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బహుమానం అందజేస్తున్న నాయకులు

ఇళ్లు త్వరగా పూర్తి చేస్తే రూ.5 వేల బహుమానం

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాలలో ప్రభుత్వం పేదలకు సబ్సిడీతో అందిస్తున్న జగనన్న ఇళ్లు పూర్తి చేసిన వారికి రూ.5వేల నగదు, పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. కడప పార్లమెంటరీ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి గతంలో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో.. ఎవరు ముందుగా ఇల్లు పూర్తి చేస్తారో వారికి రూ.5 వేలు, పట్టు వస్త్రాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన శ్రీను, నాగమణి దంపతులు ఇంటిని త్వరగా పూర్తి చేశారు. ఆ మేరకు ఆదివారం వారికి బహుమానం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, సర్పంచు అనిల్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వద్దు : ఎంఇఒ

ప్రజాశక్తి - వేంపల్లె

మాట్లాడుతున్న ఎంఇఒ వీరారెడ్డి

పబ్లిక్ పరీక్ష లంటే విద్యార్థుల్లో భయం ఉండరాదని ఎంఇఒ బండి వీరారెడ్డి సూచించారు. స్థానిక ఉషాకిరణ్ పాఠ శాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో మాదిరి పరీక్షలు పాఠశాలలో రాసి ఉంటారని, పబ్లిక్ పరీక్షలను కూడా ఆ విధంగానే భావించి ప్రశాంత వాతా వరణంలో రాయలని సూచించారు. గత ఏడాది విద్యార్థులు సాధించిన ఫలి తాల కన్నా మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. పాఠశాల వ్యవస్థాపకుడు గుజ్జుల కృష్ణారెడ్డి, కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చదువేనని తెలిపారు. అలాంటి చదువును నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవన్ జ్యోతి హైస్కూల్ పులివెందుల వారి చిన్నారులచే కరస్పాండెంట్ వై.అమరనాథ్‌రెడ్డి అధ్వర్యంలో శాస్త్రీయ, వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మస్తాన్, వై.అమరనాథ్‌రెడ్డి, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాలకు నిలయం.. కుందూ నది

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కుందూ నది, గోడేరు వంక ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలు అధికమవుతున్నాయి. స్థానికులతోపాటు, మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల దుకాణదారులు అక్కడి వ్యర్థాలను కుందూ నదిలో పడేస్తున్నారు. ముఖ్యంగా మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై పెద్ద వంతెన సమీపంలో, సీతారామాపురం గ్రామం వద్ద నదిలో వీటిని పడేస్తున్నారు. కొన్ని పదార్థాలు నీటిలో వేయడంతో అవి ఒడ్డుకు చేరుతున్నాయి. పెద్ద వంతెన సమీపంలో వివిధ పదార్థాలు పడేస్తుండడంతో దుర్వాసన వస్తోందని రైతులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చికెన్ దుకాణాదరులు చనిపోయిన కోళ్లను, వాటి వ్యర్థాలను వేస్తున్నారు. సీతారాంపురం గ్రామం వద్ద అధికంగా ఇవి నదిలో కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థ పదార్థాలు నదిలో వేసే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సీతారామపురం వద్ద కుందూ నదిలో పడేసిన వ్యర్థాలు

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

అంబవరం ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పదో తరగతిలో మంచి మార్కులు సాధించి బంగారు భవిష్యత్‌కు విద్యార్థులు బాటలు వేసుకోవాలని ఎస్ఎస్ఎ ప్రాజెక్టు పిడి అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పరీక్షలు రాసే సమయంలో ఒత్తిడికి గురి కాకుండా మానసికంగా ధడంగా ఉండాలని కోరారు. పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని తెలిపారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ అంతా విద్యపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులకు ఏకాగ్రత చాలా అవసరమన్నారు. ప్రణాళికబద్ధంగా చదవాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యలో రాణించిన విద్యార్థులకు తులసిరెడ్డి, అంబవరం ప్రభాకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అంబవరం ప్రభాకర్‌రెడ్డిని పాఠశాల తరుపున తులసిరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఎంఇఒ వీరారెడ్డి, పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, శ్రీచైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసున్న మారాజులు ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మాతృత్వంలోనే ఉంది ఆడజన్మ సార్థకం.. అమ్మా అనిపించుకుంటే స్త్రీ మూర్తికి గౌవరం అంటారు. కానీ స్థానిక శ్రీనివాసనగర్‌కు చెందిన షేక్ సర్తాజ్‌బీకి అనారోగ్యంతో ఆ గౌరవం దక్కడం లేదు. వివరాలిలా ఉన్నాయి.. సర్తాజ్‌బీ భర్త సుభాన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి వివాహమై నాలుగేళ్లు. మొదటి సారి గర్భం దాల్చినప్పుడు ఆమె అనారోగ్యం కారణంగా బిడ్డ చనిపోయింది. ఆమెకు హైబిపి, తలలో రక్తం గడ్డకట్టడం వల్ల కడుపులోని బిడ్డ ప్రాణాలతో బతకడం కష్టమని వైద్యులు తెలిపారు. కడప, కర్నూలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా ఫలితం లేదు. ఈ వ్యాధిని తమిళనాడులోని సిఎంసి వేలూరు హస్పిటల్‌లో నయం చేస్తారని కర్నూలు వైద్యులు తెలిపినట్లు బాధితులు పేర్కొన్నారు. ఇందుకు పెద్దమొత్తంలో డబ్బు అవసరం. దాదాపు రూ.2లక్షలు కావాలని తెలిపారు. పేదరికంలో బ్రతుకీడుస్తున్న వీరికి అంత డబ్బు ఖర్చుపెట్టుకోవడం కష్టం. తెలిసిన కౌన్సిలర్ జిల్లానిబాషా ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రూ.95వేలిచ్చి ఆదుకున్నారు. మిగిలిన మొత్తాన్ని అప్పు చేసి వైద్యుల వద్ద చూపించుకున్నారు. ఈ నెల 29న తలలో గడ్డకు, డెలివరీ ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఇందుకు అదనంగా రూ.2.50లక్షలు అవసరమవుతుందని అక్కడి వైద్యులు తెలిపినట్లు బాధితులు తెలిపారు. మనసున్న మారాజులు దయతలిస్తే సర్తాజ్‌బీ ఆరోగ్యం కుదుటపడుతుందని వారు కోరుతున్నారు. దాతలు గూగుల్ పే, ఫోన్ పే నంబర్ 84639 29731, ఎస్‌బిఐ ప్రొద్దుటూరు బ్రాంచ్ ఖాతా నంబర్ 569910110001316, ఐఎఫ్ఎస్‌సి కోడ్: బికెఐడి0005699, ఎంఐసిఆర్ కోడ్:516013005, సెల్ నబర్ 84639 29731కు సహకరించాలని ఆ పేద దంపతులు వేడుకుంటున్నారు.

సహాయాన్ని అర్థిస్తున్న సర్తాజ్‌బీ

'పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక నెహ్రు రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఆదివారం దొరసానిపల్లెలో విద్యార్థులు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా వి ద్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్, హానికర వ్యర్థాలను సేకరించి, వాటిని చెత్త కుండీలో వేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.సుద ర్శనరెడ్డి మాట్లాడుతూ గ్రామం శుభ్రం చేయ డంలో విద్యార్థుల కృషి అభినందనీ యమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మిరెడ్డి విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.నాగరాజ, ఎస్‌పి యాసిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

చెత్తాచెదారం ఊడ్చుతున్న విద్యార్థులు

వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాణి తిరుమలదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. ఆదివారం రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా మీనా పురం గ్రామంలో శివాలయం ప్రాంగణం, గంగమ్మ తల్లి దేవాలయం పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడ కాన్ని తగ్గించాలన్నారు. దీనికి ప్రత్యా మ్నాయంగా కాగితపు, వస్త్ర సంచులను విని యోగిం చాల న్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

మానవత్వానికి మించిన మతం లేదు

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

శరీరంలోని అన్ని అవయవాలు కంటే కన్ను అతి ప్రధానమైందని, ఆ మేరకు కంటి వైద్య శిబిరాన్ని స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా నిర్వహించి మానవత్వానికి మించిన మతం లేదని నిరూపించిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో ఆదివారం వేంపల్లె మండలశాఖ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి, పులివెందుల సురక్ష ఐ కేర్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి చూపు కోల్పోయిన వారికి మళ్లీ చూపు కలిగించడం పునర్జన్మతో సమానమన్నారు. మానవతా సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు కావలి కృష్ణతేజా మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. దాదాపు 300 మందికి కంటి పరీక్షలు చేసినట్లు చెప్పారు. కంటి అద్దాలు కూడా ఉచితంగా పంపిణీ చేశామన్నారు. కంటి ఆపరేషన్లు అవసరం అయిన వారికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి, కడపకు తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, మానవతా సభ్యులు రామమునిరెడ్డి, రవిశంకర్‌గౌడ్, తిరుమల శెట్టి శ్రీకళ, గోపి, శ్రవాణ్, చేతన్‌రెడ్డి, శ్రీచైతన్యరెడ్డి, మస్తాన్‌రెడ్డి, రఘు, అనిల్ కుమార్‌రెడ్డి, పలువురు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధి' నిధులు దుర్వినియోగం

ప్రజాశక్తి - చాపాడు

వేసవిలో పశువులకు తాగునీటి కొరత లేకుండా చూసేందుకు ఆరేళ్ల క్రితం ఉపాధి హామీ ద్వారా అన్ని గ్రామాల్లో నీటి తోట్లు నిర్మించారు. అయితే అవి ప్రస్తుతం నీరు నింపక పోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మించి పంచాయితీలకు వీటి నిర్వహణ బాధ్యత అప్పగించారు. పంచాయితీలు వీటి నిర్వహణను గాలికి వదిలేశాయి. పశువులకు ఏమాత్రం ఉప యోగపడడం లేదు. ప్రస్తుతం నీటి తొట్లు లేని గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తొట్లను ఏర్పాటు చేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన తొట్లు నిరుప యోగంగా మారుతున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. చాలా గ్రామాల్లో నీటి తొట్లను మంచి నీటి పథకాల సమీపంలో నిర్మించారు. అలా నిర్మించడానికి ముఖ్య ఉద్దేశ్యం నీరు నింపడానికి ప్రత్యేకంగా కూలీలు అవసరం ఉండదని. మంచినీటి పథకం నుంచి తొట్టిలోకి పైపులైన్ మాత్రం ఏర్పాటు చేశారు. వీటి సంరక్షణ బాధ్యత ఎవరికి అప్పజెప్పక పోవడంతో పట్టించుకునే నాథుడేలేడు. ఒకవేల నీరు నింపినప్పట్టికి అవి ఎక్కువ రోజులు నిల్వ ఉండడం వల్ల పాచి పట్టి నీరు దుర్వాసన వేస్తోంది. కొన్ని గ్రామాల్లో నీరు నింపక ఖాళీగా ఉన్నాయి. రెండు మూడు గ్రామల్లో మాత్రమే ఈ నీటితొట్లు ఉపయోగంలో ఉన్నాయి. ఉపాధి హామీలోని నిధులను రూ.10వేలు ప్రతి గ్రామానికి మంజూరు చేసి ఈ నీటి తొట్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వేసవిలో పశువులకు, పక్షులకు నీటి సమస్య రాకుండా చూసే లక్ష్యంతో వీటిని నిర్మించారు. ఉద్యేశ్యం మంచిదే అయినప్పట్టికి నిర్వహణ భాధ్యత లేకపోవడంతో ఇవి వృథాగా మారాయి. ఇప్పటికైనా ఉపాధి కూలీల సంరక్షణలో లేదా పంచాయతీల పరిధిలో నీటి తొట్లను పరిరక్షిస్తే ఉప యోగకరంగా ఉంటుంది. వారంలో రెండుసార్లు తొట్టిని శుభ్రం చేసి నీటిని నింపితే చాలా ఉపయోగకరంగా మారతాయి. మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్య దర్శులు వీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి ఉంది. లేదంటే ప్రభుత్వ ధనం వృథా అవుతుంది.

సిద్దారెడ్డిపల్లెలో నిరుపయోగంగా ఉన్న పశువుల నీటితొట్టి

IN THE COURT OF THE DISTRICT JUDGE CUM M.A.C.T OF CHITTOOR
M.V.O.P.NO. 323 OF 2021

Between
A.Lava Kumar ....Petitioner
And
1.B.Raja Reddy(Driver)
2.Nalabula Srinivasulu(Owner)
3.M/s Oriental Insurance Company Ltd
...Respondents

SUMMONS TO THE RESPONDENT No.1

R-1) B.Raja Reddy,
S/o B.Ramasubba Reddy, Hindu, aged about 43 years,Driver, residing at Thippaiahpalli Village,Pullampeta, Y.S.R.Kadapa District, A.P.516107
Sir, Please take notice that the above O.P filed be the petitioner claiming compensation on account of the injuries sustained by her in a Motor Road Accident and the said O.P is stands posted to 12.04.2023 for your appearance. If you do not appear on 12.04.2023 at 10.30 A.M before this Hon'ble Court either in person or through an advocate the matter will be decided on exparty against you.

Sd/-A.S.SARASWATHY
Advocate for Petitioner
Chittoor, Date : 25.03.2023

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంవిఐ, సిఐ

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో ఉన్న పాత బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంవిఐ నారాయణ నాయక్, మూడవ పట్టణ సిఐ నారాయణ యాదవ్ తెలిపారు. ఎంవిఐ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పాత బస్టాండులో టాక్సీస్టాండ్ సహకారంతో లైట్ మోటర్ వాహనాల యజమానులు, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. అనంతరం ఎంవిఐ, సిఐ మాట్లాడుతూ ముదురుతున్న ఎండలకు ప్రజల దాహం తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిరోజు నీరు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా వాహనాల యజమానులు, డ్రైవర్లు ఇమామ్‌హుస్సేన్ నాగేశ్వరరావు, మున్నా, మాలిక్, నాయుడు, రవి, పుష్పరాజు, హరి, సంజీవరాయుడు, వెంకటశివ పాల్గొన్నారు.

క్రికెట్లో రాణిస్తే మంచి భవిష్యత్

- ఉమెన్ కో-ఆర్డినేటర్ కళ్యాణదుర్గం విష్ణు మోహన్‌రావు

ప్రజాశక్తి - మైదుకూరు

చదువుతోపాటు క్రికెట్‌లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఉమెన్ కో-ఆర్డినేటర్ కళ్యాణదుర్గం విష్ణు మోహన్‌రావు అన్నారు. ఆదివారం మైదుకూరులోని మేథా డిఫెన్స్ అకాడమీలో అన్న మయ్య, కడప జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అండర్-17 బాయ్స్ అండ్ గర్ల్స్ జిల్లాస్థాయి జట్ల ఎంపికలు నిర్వహించారు. ముఖ అతిథిగా హాజరైన ఆయన ఎంపికలను ప్రారం భించారు. అండర్-17 జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ బాలుర, బాలికల జట్లకు ఎంపికైన వారు ఏప్రిల్ 21, 22 తేదీల్లో అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని టెన్నిస్ బాల్ క్రికెట్ కార్యదర్శి సుబ్బయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎల్.వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, కోచ్‌లు మదన్మోహన్‌రెడ్డి, సాయి మదన్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

ఎస్‌టిలకు తీరని అన్యాయం చేసినట్లే..

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

బోయలను ఎస్‌టి జాబితాలో చేరిస్తే వారికి అన్యాయం చేసినట్లే అని పులివెందుల వెంకటేశ్వర ఎరుకల సంఘ యూత్ అధ్యక్షులు వెంకటపతి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బోయ, వాల్మీకులను ట్రైబ్స్ షెడ్యూల్ జాబితాలోకి విలీనం చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం స్వాగతించదగ్గ విషయం కాదన్నారు. షెడ్యూల్ ట్రైబ్స్ గిరిజనులు వారి సంప్రదాయ, సంస్కృతులు, జీవన విధానాలు వేరని, ఇప్పటికీ గిరిజనులు చాలా విషయాల్లో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. మరింత ప్రోత్సాహం ఇవ్వాల్సింది పోయి కోటాలో కోత విధిస్తూ మిగతా కులస్తులను గిరిజన తెగలుగా గుర్తించడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలన్నారు. జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్‌కు దీనిపై ఫిర్యాదు చేసి, కేంద్రం ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు అశోక్, శ్రీకాంత్, వంశీ, యువజన విభాగం నాయకులు రమేష్, నితీష్, శ్రీను, హిమ్మీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూత్ అధ్యక్షులు వెంకటపతి

అమ్మవారికి పట్టుచీర సమర్పణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఈనెల 29 నుండి జరుగనున్న ఎర్రగుంట్ల ఏరువాక గంగమ్మ తల్లి జాతర (ఆవుల పబ్బం) శుభ సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం తరపున అమ్మ వారికి పట్టు చీరలు, వడి బియ్యం, పూలు, పండ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో అమ్మ వారి వద్దకు బయల్దేరిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీకి నాలుగు రోడ్ల కూడలి వద్దకు చేరుకోగానే ఏరువాక గంగమ్మ ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారికి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి తీసుకెళ్లిన చీరలు, ఇతర వస్తువులను సభ్యులు రామాంజనేయులు, సుబ్బిరెడ్డి, కొండారెడ్డి నుండి ఏరువాక గంగమ్మ ఆలయ కమిటీ తరపున ఎస్.సూర్య నారాయణరెడ్డి అందుకొని అమ్మ వారికి సమర్పించారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి చీర సమర్పిస్తున్న కమిటీ సభ్యులు

క్రైం కార్నర్

అదృశ్యమైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొండాపురం

పట్టణానికి చెందిన ఇమ్మానియల్(26) అలియాస్ ఇమ్ము ఆదివారం శవమై కనిపించాడు. మూడు రోజులుగా ఇమ్ము కనిపించలేదని కొండాపురం పోలీసుస్టేషన్‌లో అతని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మూడు రోజులుగా గండికోట ప్రాజెక్టు నీటిలో కొండాపురం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఏటూరు గ్రామ సమీపంలో చిత్రావతి నదిలో ఆదివారం మధ్యాహ్నం నీటిలో ఇమ్ము శవమై కనిపించాడు. మృతుడికి ఏడాది క్రితం వివాహమైంది. పోస్టుమార్టం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నీటిలో తేలియాడుతున్న మృతదేహం

అప్పుల బాధతో మరొకరు..

ప్రజాశక్తి - లింగాల

మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన గగుటూరు బాషా (55) చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కుమార్తెల పెళ్లి కోసం దాదాపు రూ.5 లక్షల వరకు అప్పు చేశాడు. గత కొద్ది రోజుల నుంచి అప్పు ఇచ్చినవారు ఒత్తిడి తెస్తున్నారు. వాళ్ళు దీంతో శనివారం ఇప్పట్ల గ్రామంలో ఒక తోట వద్ద బాషా విష గుళికలు తిన్నాడు. ఇది గమనించిన గ్రామస్తులు అతని కుటుంబసభ్యులకు తెలిపారు. పులివెందుల ఆసుపత్రికి తీసుకెళ్లగా.. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

నేడు యథావిధిగా 'స్పందన '

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి స్పందన అర్జీల కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలోనూ యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

వట్టి పసుపు తయారీ పనులు ముమ్మరం

- యంత్రాలతో ఉడకబెడుతున్న రైతన్నలు
- మరింత దయనీయంగా పచ్చి పసుపు ధరలు
- ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు మొగ్గు

ఉడికించిన పసుపును ఆరబెడుతున్న కూలీ

ప్రజాశక్తి-చాపాడు

రైతు బంగారంగా పేర్కొంటున్న పసుపు పంట నూర్పిడిని పూర్తి చేసిన రైతున్నలు వట్టి పసుపుగా మార్చేందుకు పనులు ముమ్మరం చేశారు. పసుపు పంటను ఉడికించేందుకు కూలీలు, సామగ్రి, ఇందన ఖర్చులు అధికమవ్వడంతో ఈ ఏడాది రైతులు అధికంగా యంత్రాలను ఉపయోగిస్తున్నారు. యంత్రం ద్వారా ఒకే సారి మూడు పుట్ల వరకు పచ్చి పసుపును ఉడికించే వెసలుబాటు ఉంటుందని తద్వారా పని సులభం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. యంత్రానికి ఒక రౌండ్‌కు రూ.700 బాడుగ చెల్లించాల్సి వస్తుంది.. వేడి చేసేందుకు కావాల్సిన కలప, రబ్బర్ టైర్లు మాత్రం రైతులు సమకూర్చాల్సి ఉంది. యంత్రం ద్వారా ఉడికించిన పసుపు త్వరగా ఎండు పసుపుగా మారుతుందని రైతులు చెబతున్నారు. గతంలో

యంత్రం ద్వారా పసుపును ఉడకబెడుతున్న కూలీలు

ఎకరా పోలంలోని పసుపును ఉడికించేందుకు రెండు మూడు రోజుల సమయం పట్టేది. ప్రస్తుతం యంత్రం ద్వారా 4గంటలలోనే పూర్తి అవుతుందని రైతులు తెలుపుతున్నారు. ఎండు పసుపుకు గిట్టుబాటు ధర ప్రస్తుతం రూ.6850 మాత్రమే ఉందని రైతులు దిగాలు చెందుతున్నారు. పచ్చి పసుపు ధరలు మరి దయనీయంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టి పసుపు ధర కేవలం రూ.5వేలు మాత్రమే పలుకుతున్నాయని రైతులు వట్టి పసుపుగా మార్చేందుకే ఇష్టపడుతున్నారు. గిట్టుబాటు ధర ప్రస్తుతం ఉన్న దిగుబడికి క్వింటా రూ.10వేలకు పైగా నిర్ణయించాలని కొరుతున్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా నామమాత్రంగా ఉన్నట్లు రైతులు వాపోతున్నారు. మండల పరిధిలో సుమారుగా 160 హెక్టార్లలో పసుపు పంటను రైతులు సాగుచేశారు. చాపాడు, సీతారామాపురం, అల్లాడుపల్లె, చిన్నగురువలూరు, పెద్దగురు వలూరు, లక్ష్మీపేట, కేతవరం గ్రామాల పరిధిలో పసుపు పంటను ఉడకబెడుతున్నారు. ఎకరాకు 25 పుట్ల వరకు దిగుబడి వస్తున్నది. పసుపు పంట సాగుకు ఎకరాకు రూ.70వేల నుండి రూ.1లక్ష వరకు ఖర్చులు అయ్యాయని రైతులు వాపోయారు. ఎడాది పంట కావడంతో విత్తనం కొనుగోలు దగ్గర నుండి సాగు, కూలీలు, ఎరువులు, మందులు కలిపి అధికంగా ఖర్చులు అవుతున్నాయని వారు చెబుతున్నారు. మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, బి.మఠం మండలాల్లో 800 హెక్టార్లలో పసుపు పంటను రైతులు సాగుచేశారు. మైదుకూరు మండలంలో సాగైన 420హెక్టార్లలోని పసుపు పంటను రైతులు విత్తన పసుపుకోసం దుక్కిళ్ళు సాగించలేదు. ఏప్రిల్ చివరి వారంలో, మే నెలల్లో దుక్కిళ్ళు సాగిస్తారు. పసుపు ధరలు కడప మార్కెట్‌లో కంటే మహరాష్ట్ర శాంగ్లీ మార్కెట్‌లో రూ.వెయ్యి ఎక్కువగా ధరలు పలుకుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

అచ్చెన్న మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

నిరసనలో అఖిలపక్ష, ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - కడప అర్బన్

పశుసంవర్ధక శాఖ పాలి క్లినిక్ ఉపసంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ సి.అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని అఖిల పక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డ కడపలోని జిల్లా పశు సంవర్ధకశాఖలో డిప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్న దళిత ఉద్యోగి అచ్చెన్న అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని పేర్కొన్నారు. 13 రోజుల కిందట అదృశ్యమైన అచ్చెన్న శుక్రవారం అన్నమయ్య జిల్లాలో శవమై కనిపించాడని తెలిపారు. డిడి మృతిపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని చెప్పారు. పశు సంవర్ధకశాఖలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బందికి, అచ్చెన్నకు శాఖాపరమైన సమస్యలున్నాయని, ఈ నేపథ్యంలో తన తండ్రి ఈనెల 12 నుంచి కన్పించడం లేదని మృతుని కుమారుడు క్లింటన్ చక్రవర్తి ఈ నెల 14న కడప వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసుల స్పందించలేదన్నారు. అదృశ్యమైన అచ్చెన్న ఈనెల 24న శవమై తేలడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ హత్య అని ఆరోపించారు. పశువైద్యశాలలో డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్నకు ఏడీలు శ్రీధర్ లింగారెడ్డి, సుధీర్ నాథ్ బెనర్జీ, సుభాష్ చంద్రబోస్ శాఖపరంగా సహకరించకపోగా, తనకు వ్యతిరేకంగా మాట్లాడుతూ, వివక్షత చూపుతూ, మానసికంగా వేదించేవారని చెప్పారు. ఉన్నత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే ఓ దళిత అధికారి ప్రాణాలు కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాల ఆవరణలోనే పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టరు కార్యాలయం ఉందని, ఇక్కడ డీడీలు, ఇతర అధికారుల మధ్య దాదాపు ఎనిమిది నెలలుగా వివాదం జరుగుతోందని చెప్పారు. ఈ విషయంపై శాఖ అధికారులు ఒకరిపై మరొకరు కలెక్టర్, ఎస్పికి ఫిర్యాదు చేసుకుంటున్నా జిల్లా యంత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వాపోయారు. డిడి అచ్చన్న తన కింది స్థాయి అధికారుల వైఖరిపై శాఖపరంగా సరెండర్ చేసినప్పటికీ, ప్రభుత్వం తిరిగి అదే స్థానాలలో విధులు నిర్వహించే విధంగా అనుమతులు జారీ చేయడమే కాకుండా, డీడీ అచ్చెన్నను సస్పెండ్ చేస్తూ ఆ స్థానంలో జెడి శారదమ్మకు ఉన్నతాధికారులు అదనపు బాధ్యత ఇవ్వడం ప్రభుత్వం అగ్రవర్ణ దురహంకారం బయటపడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన దళిత, బడుగు, బలహీన వర్గాలపై హింసను ప్రేరేపిస్తోందన్నారు. ఇటీవల కాలంలో దళిత డాక్టర్ సుధాకర్ పై ప్రభుత్వ వేధింపులకు తాళలేక గుండెపోటుతో మరణించిన ఘటన మరవకముందే పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న డాక్టర్ సి. అచ్చన్న మరణం తీరని దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అచ్చెన మృతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి. చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, బిసి మహాసభ నాయకులు అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి గురప్ప, ఆప్ నేత డాక్టర్ శ్రీనివాసులు, లోక్సత్తా కృష్ణ, జనసేన గౌస్ బాషా, హేతువాద సంఘం సి.ఆర్.వి. ప్రసాద్‌రావు, ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, ఎఐటియుసి నాగ సుబ్బారెడ్డి, వేణుగోపాల్, బాదుల్లా, పి. చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం, డి హెచ్ పి ఎస్ మునయ్య, సావంత్ సుధాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, దస్తగిరి రెడ్డి, ఇన్సాఫ్ మైనుద్దీన్, హుస్సేన్, పకీరప్ప పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

బిజెపి పతనం ఖాయం : కాంగ్రెస్

ప్రజాశక్తి - రాయచోటి

భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపికి గడ్డు రోజులు తప్పవని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ పతనం ఖాయం అని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎస్. అల్లాబకాష్ పేర్కొన్నారు. అదివారం ఆయన ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాపితంగా విశేష ఆదరణ లభించిందని చెప్పారు. దీన్ని బిజెపి శ్రేణులు ఓర్వలేక రాహుల్ గాంధీ మీద కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దుచేసి అనర్హతగా ప్రకటించడాన్ని దేశంలోని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండిస్తున్నట్లు తెలిపారు. చిన్నచిన్న కారణాలకే అనర్హత వేటు వేసుకుంటూ పోతే ఇప్పుడున్న పార్లమెంటు సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది సభ్యత్వాన్ని రద్దు చేయాల్సి వస్తుందన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఏపీ సి సి మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎస్ఎండి రఫిక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు మంజునాథ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖదీర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధర్మారెడ్డి, రామాపురం బిసి మండలాధ్యక్షుడు రామదాసు, చిన్నమండెం మండల అధ్యక్షులు జాఫర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ ఖాన్, తాలూకా మహిళా ప్రెసిడెంట్ రవణమ్మ, లక్కిరెడ్డిపల్లి మండల మహిళా ప్రెసిడెంట్ మహబూబ్ జాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆలీద్‌బాష ,రామాపురం కిసాన్ సెల్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేనేజర్ తీరుతో ఇబ్బందులు పడుతున్నాం

స్విగ్గీ డెలివరీ బాయ్స్ నిరసన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విధినిర్వహణలో నిరంతరం కష్టపడుతున్న తమను మేనేజర్ తరచూ వేధింపులకు గురిచేస్తున్నారని అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన స్విగ్గీ డెలివరీ బాయ్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్విగ్గీ డెలివరీ బాయ్స్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ యాక్ట్ ప్రకారం తాము నిర్దేశించిన సమయంలో విధులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ మరికొంత సమయం పనిచేయాలని మేనేజర్ ఒత్తిడి చేస్తున్నారన్నారు. తమ ఇళ్లలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలకు ఎదురైనప్పుడు సెలవు కావాలని అడిగితే మంజూరు చేయడం లేదని వాపోయారు. దీంతో తాము మానసిక క్షోభకు గురవుతున్నామన్నారు. మూడేళ్లుగా తాము స్విగ్గీ విధులు నిర్వహిస్తున్నామని, అరకొర ఆర్డర్లు వస్తున్నాయని, కొత్తగా మరి కొంతమందిని విధుల్లోకి తీసుకున్నారని చెప్పారు. దీనిపై తాము ప్రశ్నిస్తే సిఒడిలు ఆపేస్తామని ఐడీలు నిలిపివేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. గతంలో ఇద్దరు మేనేజర్లు ఉండేవారని, వారితో తమకు ఎటువంటి సమస్య లేదని, ప్రస్తుతం మేనేజర్ వ్యవహార శైలితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రస్తుత మేనేజరుని తొలగించి అతని స్థానంలో మరొకరిని నియమించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని, లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్విగ్గీ డెలివరీ బాయ్స్ టీం పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న స్విగ్గీ డెలివరీ బాయ్స్

పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారిపోయాయని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో అధికార వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగుదేశం పార్టీ నాయకులు, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు. ఆదివారం బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వడగళ్లతో కూడిన అకాల వర్షంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు తమ పంటలను నష్టపోయారన్నారు. ౖంతు భరోసా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలపై నివేదిక రూపొందించకపోవడం శోచనీయమన్నారు. వడగళ్ల ధాటికి మామిడి, టమోటో వంటి ఉద్యానవన పంటలకు అపారమైన నష్టం వాటిలిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులను ఆదుకుంటామని భరోసా కల్పించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొనే సీఎం జగన్మోహన్ రెడ్డి వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అనంతరం మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, ఎస్.ఏ.మస్తాన్, నాగూర్ వలి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, రైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంటే ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుండడం శోచనీయమన్నారు. వైసిపి అవలంభిస్తున్న విధానాలను రైతులు గమనిస్తున్నారని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమయ్య, షంషీర్, గిరీష్ కుమార్, ఇంతియాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సమాజ సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అధికారి డాక్టర్ ఎల్.రాజమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు కళాశాల దత్తత తీసుకున్న గ్రామమైన ఎన్టీఆర్ కాలనీలో పారిశుధ్యం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎల్.రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజ సేవ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సమాజంతో అనుబంధం ఏర్పడంతోపాటు ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడిపించే అవకాశముంటుందని చెప్పారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మదర్ థెరిసాను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయటం వలన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

24 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి రాయచోటి

మండల పరిధిలోని చెన్నముక్కపల్లిలో ఉన్న లయన్స్ కంటి ఆస్పత్రిలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 24 మందికి ఆపరేషన్లు ఆదివారం నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, యర్రా వారిపాలెం, కె.వి. పల్లి, కదిరి, ఎస్పి కుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మందికి పరీక్షలు నిర్వహించి అందులో అర్హులైన 24 మందికి ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ కోరారు. పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఆదివారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో ఢిలీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వేపల్లి నరసింహ, రైతులు వలిమి నాగయ్య, కొమ్మ శంకరయ్య, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సమాజ ప్రతిబింబాలు 'సీమ' నాటకాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

సమకాలీన సమాజ ప్రతిబింబాలు రాయలసీమ నాటకాలని, పలు సామాజిక సమస్యలను ఇతివృత్తాలుగా చేసుకొని రాయలసీమ నాటకకర్తలు ప్రజోపయోగకరమైన అనేక నాటకాలను, నాటికలను రచించారని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరిశోధక విద్యార్థి ఓబిలి వెంకటయ్య అన్నారు. ఆదివారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 118వ సదస్సు నిర్వహించారు. 'రాయలసీమ సాంఘిక నాటకాలు' (1950 నుండి 2000 వరకు) అనే అంశంపై ఆయన ప్రసంగించారు. రాయలసీమలో తొలి సాంఘిక నాటకం వృద్ధిమూల సంవాదం అని, దుర్భాక రాజశేఖర శతావధాని వడ్డీల వల్ల ప్రజలు పడుతున్న పాట్లను చిత్రిస్తూ ఈ నాటకాన్ని రాశారన్నారు. 1952లో ఆచార్య జీరెడ్డి చెన్నారెడ్డి అయోగ్యుల పాలనలోని ఇబ్బందులను, అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాలలు నాశనం కావడాన్ని ఇతివృత్తంగా చేసుకొని 'ప్రెసిడెంటు', 'పల్లెటూరి బడి' అనే నాటికలను రచించారన్నారు. 1958లో రా.రా (రాచమల్లు రామచంద్రారెడ్డి) సామాజిక చైతన్యంతో సగటు మనిషి ఆకలిబాధలు తీరుతాయంటూ 'అన్నంపెట్టని చదువు' అనే బాలల నాటికను, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పేర్కొంటూ అనేక సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ 'ఏది గర్వకారణం', బుద్ధుని శిష్యుడు ఆనందుని ప్రధానపాత్రగా చేసుకొని 'కర్మశీలి' అనే నాటికలను రాశారన్నారు. కార్యక్రమ ప్రారంభంలో వైవీయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి, తెలుగుశాఖ అధ్యాపకులు ఆచార్య పి.రమాదేవి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు, ఎన్.రమేష్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ కలసి వక్త ఓబిలి వెంకటయ్యను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, డాక్టర్ ఎస్.రాజ గోపాల్ రెడ్డి, డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కె.రాజారెడ్డి, రామసుబ్బయ్య, కొత్తపల్లి రామా ంజనేయులు, నాగన్న, సాయిబాబా, వైవీయూ తెలుగుశాఖ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతినెలా కంతులు చెల్లించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఖాతాదారులు తీసుకున్న రుణానికి కంతులను ప్రతినెలా క్రమం తప్పక చెల్లించాలని డివిజనల్ కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధికారి ఎం. శ్యామ్ ప్రకాష్‌రెడ్డి పేరొన్నారు. ఆదివారం బ్యాంకు రెండవ సాధారణ మహాసభ సమావేశం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి బ్యాంక్ 2023 సంవత్సరపు రెండవ సాధారణ మహాజన సభ సమావేశము బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటికి బ్యాంకు డిపాజిట్లు రూ. 86.25 కోట్లు, సభ్యులు నుంచి రావాల్సిన అప్పులు 61. 23 కోట్లు ఉన్నాయని చెప్పారు. బ్యాంక్ సొంత నిధులు రూ. 9. 38 కోట్లుగా ఉన్నాయని వివరించారు. బ్యాంకు డిపాజిట్లు, డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారంటీ వంటివి తమ బ్యాంకులో ఉన్నాయని చెప్పారు. రిజర్వుబ్యాంకు నిబంధనల మేరకు బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాలు ఖాతాదారులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ వ్యాపారులకు విన్నూతనంగా బంగారు నగల తాకట్టుపై 'డైలీలోన్' సదుపాయం కల్పించామని చెప్పారు. సుమారు రూ. 25 లక్షల వరకు అప్పు మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో బ్యాంకు సిఇఒ ప్రసాద్, మేనేజర్లు సుధారాణి, జయచంద్రనాయుడు, రవిచంద్రారెడ్డి. రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి

మానవత సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - రాయచోటి

మానవతా సేవలు మరువలేనివని సిరికల్చర్ విశ్రాంత అధికారి అంకం జయచంద్ర రెడ్డి, బస్సు వైద్య సహాయ సంచాలకులు శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రతిభా జూనియర్ కళాశాలలో ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్‌బాష ,సెక్రెటరీ వెంకట రమానాయడు ,చైర్మన్ ఆరమాటి శివగంగి రెడ్డి అధ్యక్షతన మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారీ సమావేశం నిర్వహించారు. ముందుగా అతిథులను మానవత కుటుంబ సభ్యులు సన్మానించారు. ప్రతిభాపురస్కారాలకు ఎంపికైన శైలేష్‌కుమార్‌కు నగదు ప్రోత్సాహంగా రూ. 25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతు సమాజంలో పది మందికి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు అందించాలన్న లక్ష్యంతోనే వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి మానవత స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారన్నారు. కేవలం సేవా కార్యక్రమాలే కాకుండా విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహనా సదస్సు కార్యక్రమాలు నిర్వహించి తగిన పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మానవత గౌరవ సలహాదారుడు వెంకటరమణ ,సెంట్రల్ కమిటి డైరక్టర్ సహదేవరెడ్డి , జిల్లా డైరెక్టర్ ఆనంద్ రెడ్డి ,కన్వీనర్ వెంకట్రామి రెడ్డి (బాబు), కో -చైర్మన్ షకీల్ ,మాజీ అధ్యక్షులు వెంకటేష్ ,మానవత కుటుంబసభ్యులు శ్రీధర్ రెడ్డి,శేషా రెడ్డి ,మహబూబ్ బాష పాల్గొన్నారు .

జవహర్ నవోదయకు శ్రీ నలంద విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి కడప అర్బన్

శ్రీ నలంద పాఠశాలలో 8వతరగతి చదువుతున్న బి. వెంకట శివ అనే విద్యార్థి ఫిబ్రవరి 11న నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి 2023-24 విద్యా సంత్సరానికి నవోదయ పాఠశాలలో 9వ తరగతికి సీటును సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న, అధ్యాపకులు బృందం విద్యార్థిని అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారెడ్డి

'రైట్ టు హెల్త్' బిల్లును ఉపసంహరించుకోవాలి

నేడు నల్ల బ్యాడ్జీలతో వైద్యుల నిరసన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాజస్థాన్ ప్రభుత్వం ప్రయివేట్ వైద్యులకు వ్యతిరేకంగా ఇటీవల ప్రవేశపెట్టిన రైట్ టు హెల్త్ అనే బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేస్తున్నట్లు ఐఎంఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎపి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వాన్నిదని, ఆ బాధ్యతను విస్మరించి, ప్రయివేట్ వైద్యులు ఉచితంగా ఎమర్జెన్సీ, ఒపి సేవలు, అడ్మిషన్స్ సేవలు, ఆపరేషన్ సేవలు మందుల ఖర్చులు, ప్రయాణ ఖర్చులు ఉచితంగా అందించాలనే విచిత్రమైన బిల్లును ఐఎంఎ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. గుండెపోటు లాంటి కేసుల్లో ఒక్కొక్క రోగికి లక్షల రూపాయల్లో ఖర్చు అవుతుందని, దీన్ని ప్రయివేట్ వైద్యులే భరించాలని చట్టం తీసుకురావడం ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని, ప్రజల ప్రాణాలతో చలగాటమాడడమేనని విమర్శించారు. దీన్ని నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాజస్థాన్ డాక్టర్లపై ప్రభుత్వం అమానుషంగా లాఠీచార్జి చేసి నాయకులపై తప్పుడు కేసులు బనాయించి కక్షపూరితంగా వ్యవహరించడాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వెంటనే బిల్లును ఉపసంహరించి, డాక్టర్లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో నిరసనతో మొదలయ్యే కార్యక్రమం దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్ వెంకటరమణారెడ్డి, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ పవన్, డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

2023 ఫిబ్రవరి 5న 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎన్.భానుశేఖర్ రెడ్డి 116 మార్కులతో జిల్లా స్థాయిలో 5వ స్థానం, కె. హితేష్ 110 మార్కులతో జిల్లా స్థాయిలో 9వ స్థానంతో జనరల్ కేటగిరిలో ఎంపికయ్యారన్నారు. వీరికి సంవత్సరానికి రూ.12,000లు చొప్పున 9వతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు వరుసగా 4 ఏళ్లపాటు ఉపకార వేతనం అందుతుందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యాసంవత్సరంలో మరింత ఎక్కువ మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ కు అర్హత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

అచ్చెన్నాయుడు పోరాటం హర్షణీయం

ప్రజాశక్తి-రాయచోటి

అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై అచ్చెన్నాయుడు పోరాటం హర్షణీయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రజల సమస్యలను అధికార వైసిపికి ముచ్చెమటలు పట్టిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, మాజీ సర్పంచ్ జిలానిబాష, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు సుబ్బయ్య నాయుడు, మండల రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ వాసు, మహమ్మద్ హుస్సేన్, రమణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వాల్మీకిపురం శ్రీపట్టాభిరామాలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాలకు అంకుర్పాణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, శాత్తుమొర సేవలను నిర్వహించారు. సాయంత్రంలో ఆలయంలో కలశస్థాపన, హోమాది కార్యక్రమాలు నిర్వహించి, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటలకు రామభక్తులు శ్రీరామ దీక్షవ్రతమాలను ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు భక్తులకు మాలధారణ చేశారు. వీరు 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలు, స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవం తదితర కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది దుశంత్ కుమార్, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కల్నల్ రంగనాథన్

త్రివిధ దళాల్లో మెరుగైన ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-కురబలకోట

అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి విద్యార్థులకు "గ్రాడ్యుయేట్ కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్" అను అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ రంగనాథన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, 35 ఆంధ్ర బెట్టాలియాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు వెన్నెముకలా ఉన్న త్రివిద దళాలు ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ రంగాలలో యువతకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులలో యన్‌సిసి క్యాడెట్‌గా ఉన్నవారికి త్రివిద దళాలలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, యన్‌సిసిఎ ఎన్‌ఒ లెఫ్టినెంట్ నవీన్ కుమార్, ఎన్‌సిసి క్యాడెట్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నదానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం తారక్ అభయ్ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో జూనియర్ ఎన్‌టిఆర్ సతీమణి లక్ష్మీప్రణతి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. చిన్నారులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ తరుపున మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం, నందమూరి కుటుంబ అభిమానులైన టెంపర్ రాజేష్, ప్రభాకర్ లు హాజరయ్యారు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, చైతన్య ఆశ్రమ పాలనాధికారి బాబు, కవితారాణి పాల్గొన్నారు.

ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలపరచడమే లక్ష్యం

టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలపరచి రాజంపేట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వేయడమే తన లక్ష్యమని టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. రాజు పాఠశాలను స్థాపించి పేద, మధ్యతరగతి వారికి అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యనందించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశానని అన్నారు. విద్యారంగంతో పాటు రాజకీయ రంగంలోనూ సేవలందిస్తానంటున్న చమర్తి జగన్మోహన్‌రాజు ప్రజాశక్తితో మాట్లాడుతూ తాము మొదటి నుంచి టిడిపి విధేయులమని పాలకొండ్రాయుడు, రాజగోపాల్‌రెడ్డి వర్గీయులుగా పార్టీకి సేవలు అందించామని అన్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి క్యాడర్‌లో విస్తృత సేవలందించానని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు క్యాడర్, పదవులు ఆశించకుండా పార్టీ కోసమే పనిచేస్తున్నామన్నారు. 2019 లో రాజంపేట నియోజకవర్గానికి అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ ఆశించానని.. టికెట్ దక్కకపోయినప్పటికీ వీరబల్లి మండలం ఇన్‌ఛార్జిగా ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నీటి సౌకర్యం లేని వారికి బోర్లు వేయించడం, చదువు పట్ల ఆసక్తి ఉన్నా ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారిని చదువుకునేలా ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. సంబేపల్లి జాతీయ రహదారి వద్ద గల ప్రకాష్‌నగర్ కాలనీలో పేద విద్యార్థులను గుర్తించి దత్తత తీసుకొని వారికి ఫీజులు, యూనిఫామ్, పాఠశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు ఎల్‌కెజి నుంచి పిజి వరకు చదువుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. టిడిపికి 18 సంవత్సరాలు అధికారాన్ని చవిచూసినప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకత్వానికి స్వేచ్ఛ, స్వయం సమృద్ధి కల్పించడంలో నియోజకవర్గంలో విఫలమైందనే చెప్పవచ్చునన్నారు. వారికి ప్రోత్సాహం అందించి, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలపరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. అధికార వైసిపి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులకు ప్రతి నియోజకవర్గంలోనూ చేదు అనుభవాలు ఎదురయ్యాయని, ప్రభుత్వం పట్ల ప్రజలు అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బాబు నాయకత్వంలో రాష్ట్రంలో బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, లోకేష్ బాబు యువగళం పాదయాత్ర వంటి కార్యక్రమాలతో చంద్రబాబు నాయకత్వమే ఏకైక దిక్కుగా ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో టిడిపికి బలమైన క్యాడర్ ఉందని, తాను చేసే పనిలో అంకిత భావం, నిజాయితీ, నిబద్ధతలు ఉండటం వలన అన్ని సామాజిక వర్గాల నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు తనకు ఉందన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 2024 అసెంబ్లీ ఎన్నికలలో తనకు అవకాశం ఇస్తే స్థానిక నాయకులు, కార్యకర్తల అండదండలతో నియోజకవర్గంలో గెలుపు బావుటా ఎగర వేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వీరబల్లి ప్రజలకు మంచినీటి బోరు వేయిస్తూ.. (ఫైల్ ఫొటో)

షేక్ హనీఫ్‌కు సన్మానం

ప్రజాశక్తి-కలికిరి

ముస్లిం మైనార్టీ జెఎసి కలికిరి అధ్యక్షుడు షేక్ హనీఫ్‌ను ప్రజా చైతన్య స్రవంతి మదనపల్లి వారు ఘనంగా సన్మానించారు. గత కరోనా సమయంలో కలికిరిలో ముస్లిం మైనార్టీ జెఎసి ఏర్పాటు చేసి ఆ సభ్యుల సహకారంతో కుల మతాలకతీతంగా కరోనాతో చనిపోయిన వారిని మృతదేహాలకు దహన సంస్కరణలు చేయడం, అనారోగ్యంగా ఉన్నవారిని ఆస్పత్రికి తరలించడం, పలువురికి అన్నదానం చేయడం వంటి సామాజిక కార్యక్రమాలు చేయడం వంటి ఆయన సేవలను గుర్తించి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంతో సంతోషం కలుగుతుందని అలాంటి కార్యక్రమాలు అనీఫ్ ఆధ్వర్యంలో చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా యువత సామాజిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అనంతరం షేక్ హనీప్ మాట్లాడుతూ కరోనా సమయంలో సామాజిక కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాలని అలాంటప్పుడే సేవ భావం పెంపొంది స్నేహభావం తో ప్రజలందరూ సంతోషంగా జీవిస్తారని తెలిపారు. నా సేవలు గుర్తించి సన్మానించినందుకు ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా చైతన్య స్రవంతి సభ్యులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, రామకోటి ప్రసాదరావు, కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ , భవాని ప్రసాద్ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ రాధిక, ఎండి డిసిఎం, పిఎస్ఎ కృష్ణమూర్తి ప్రజా చైతన్య స్రవంతి కార్యవర్గ సభ్యులు, కలికిరి జెఎసి సభ్యులు దిలీప్ భాష, జావిద్, సుభాన్, ఇమ్రాన్, వల్లి, జాహిద్, ఆఫ్రిద్, మహమ్మద్ లు పాల్గొన్నారు.

షేక్ హనీఫ్‌ను సన్మానిస్తున్న ప్రజా చైతన్య స్రవంతి సభ్యులు

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పీలేరు

దళిత గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. మాదిగల ఆత్మగౌరవ పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం ఉదయం 2 గంటలకు మండలంలోని మేళ్ళచెరువు గ్రామానికి చేరుకుని, ఉదయం 4 గంటల వరకు గ్రామంలోనే ప్రజలతో గడిపారు. ఆయనతో పాటు జిపిఎల్ టి20 టైటిల్ స్పాన్సర్ కోలా ప్రసాద్ ప్రజలతో గడిపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానవతా సంస్థ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

శాంతి రథాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

శాంతి రథాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మానవతా సంస్థ చైర్మన్ సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సుబ్బిరెడ్డి మిషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకే కాకుండా జిల్లా చుట్టుపక్కల ఉన్న వారందరూ కూడా శాంతి రథాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మానవతా సంస్థ డైరెక్టర్ కణాల శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, ట్రెజరర్ చంగల్ రాజు, అధ్యక్షుడు చంద్రారెడ్డి, దామోదర నర్సింహ, వెంకటరమణరెడ్డి, శివ, పార్థ అనిల్ కుమార్‌రెడ్డి అమర్నాథరెడ్డి, అల్లా బాకష్ హీరా, భాస్కర్ పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థుల్లో కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి ఉండదని ఉండదని శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ శ్రీధర్, విజయలక్ష్మి, సుమన్ గౌడ్, సిఆర్‌పి, పద్యకవి జలకనూరి మురళీధర్ రాజు తెలిపారు. ఆదివారం పీలేరు శ్రీ చైతన్య పాఠశాల ఆవరణంలో జరిగిన విద్యాసంస్థ 7వ వార్షికోత్సవ కార్యక్రమానికి పలువురు అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ప్రవేశం ఉండాలని సూచించారు. వీటితో పాటు విద్య, వినయం, సంస్కారం, సాంప్రదాయాలు కూడా చాలా ముఖ్యమైన అలంకారాలని అన్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు జ్ఞాపికలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల నృత్యాలు అలరించాయి.

పాస్‌పోర్టు పోయినది

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం, మాధవరం గ్రామం వడ్డేపల్లి, డోర్ నెం. 9/2 కు చెందిన దేరంగుల లలిత C/o బాబు చెందిన R 7218150 నెంబర్ గల ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. రాయ చోటి నుండి బెంగ ళూరుకు వెళుతుండగా రాయచోటి ఆర్టీసీ బస్టాండు నందు మా పాస్‌పోర్టు పోయినది. ఎవ రికైన దొరికినచో ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

సెల్ నెంబర్: 9740871731

రాజ్యాంగ హక్కులే అస్త్రంగా పోరాడాలి

- బిసి జనగణన సదస్సులో ప్రొఫెసర్ ఖాసిం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తరతరాలుగా ఆధిపత్య వ్యవస్థల కింద నలిగిపోయిన బిసి కులాలు మేల్కొని కులగణన కోసం ఉద్యమిస్తే అసమానతలు తొలగిపోతాయని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో ఆదివారం బిసి సమైక్య ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో బిసి జనగణనపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు బిసి సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులనే అస్త్రంగా చేసుకొని బిసిలు రాజ్యాధికార లక్ష్యం పోరాడాలన్నారు. భారత పార్లమెంటును ఇప్పటి వరకు పరిపాలించిన వారిలో రెండు శాతం జనాభా ఉన్నవారు 12 మంది ప్రధానులుగా పని చేశారన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలు అగ్రకులాల కావడంతో బిసిల కులగణనపై చిత్తశుద్ధిలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. సామాజిక కార్యకర్త డాక్టర్ మల్లెల భాస్కర్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి వ్యవస్థలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించడమే రిజర్వేషన్ల లక్ష్యమన్నారు. సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రెండు కులాల చేతుల్లో రాజ్యాధికారం ఉందన్నారు. దీన్ని మార్చాలంటే బిసి జనగణన ఉద్యమంతోనే మార్పు ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సమాఖ్య సహ అధ్యక్షులు సందు శివనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గొడుగు గుర్రప్ప, ప్రధాన కార్యదర్శి బివి రాజు, కోశాధికారి కృష్ణయ్య యాదవ్, కాలే దేవానంద్, మండపం అధ్యక్షులు అవ్వారు తాండవకృష్ణ, రాష్ట్ర బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు నూకాలమ్మ, ఆవుల నరసింహారావు, గురుమూర్తి యాదవ్, కొండపల్లి శేషగిరి పాల్గొన్నారు.

ఇళ్లు త్వరగా పూర్తి చేస్తే రూ.5 వేల బహుమానం

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాలలో ప్రభుత్వం పేదలకు సబ్సిడీతో అందిస్తున్న జగనన్న ఇల్లు పూర్తి చేసిన వారికి రూ.5 వేలు, పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. కడప పార్లమెంటరీ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి గతంలో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో.. ఎవరు ముందుగా ఇల్లు పూర్తి చేస్తారో వారికి రూ.5వేలు, పట్టు వస్త్రాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన శ్రీను, నాగమణి దంపతులు ఇంటిని త్వరగా పూర్తి చేశారు. ఆ మేరకు ఆదివారం వారికి బహుమానం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, సర్పంచు అనిల్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో ఉన్న పాత బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంవిఐ నారాయణ నాయక్, మూడవ పట్టణ సిఐ నారాయణ యాదవ్ తెలిపారు. ఎంవిఐ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పాత బస్టాండులో టాక్సీస్టాండ్ సహకారంతో లైట్ మోటర్ వాహనాల యజమానులు, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. అనంతరం ఎంవిఐ, సిఐ మాట్లాడుతూ ముదురుతున్న ఎండలకు ప్రజల దాహం తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిరోజు నీరు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా వాహనాల యజమానులు, డ్రైవర్లు ఇమామ్‌హుస్సేన్ నాగేశ్వరరావు, మున్నా, మాలిక్, నాయుడు, రవి, పుష్పరాజు, హరి, సంజీవరాయుడు, వెంకటశివ పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టుచీర సమర్పణ

ఎర్రగుంట్ల : ఈనెల 29 నుండి జరుగనున్న ఎర్రగుంట్ల ఏరువాక గంగమ్మ తల్లి జాతర శుభ సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం తరపున అమ్మ వారికి పట్టు చీరలు, వడి బి య్యం, పూలు, పండ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో అమ్మ వారి వద్దకు బయల్దేరిన వెంక టేశ్వర స్వామి దేవస్థానం కమిటీకి నాలుగు రోడ్ల కూడలి వద్దకు చేరుకోగానే ఏరువాక గంగమ్మ ఆలయ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మ వారికి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి తీసుకెళ్లిన చీరలు, సభ్యులు రామాంజనేయులు, సుబ్బిరెడ్డి, కొండారెడ్డి నుండి ఏరువాక గంగమ్మ ఆలయ కమిటీ తరపున ఎస్.సూర్యనారాయణరెడ్డి సమర్పించారు.

పాదయాత్రలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. 2వ మాదిగల సంగ్రామ పాదయాత్రలో భాగంగా నాలుగవ రోజు మండలంలోని కొట్టగలికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీనిచ్చి తొమ్మిదేళ్ళు గడుస్తున్నా వర్గీకరణ చేయకుండా మోసం చేసిందన్నారు. వర్గీకరణపై స్పందించకుంటే ఈనెల 31న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామన్నారు. అప్పటికీ బిజెపి ప్రభుత్వం స్పందించకపోతే ఎప్రిల్ 4న విజయవాడలో 12 గంటల పాటు దిగ్బంధనం చేస్తామని ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుమ్ము చిన్న మాదిగ పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నేతృతంలో 25 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఉద్యమ ప్రయాణంలో ఎన్నో సమావేశాలు, ధర్నాలు, పోరాటాలు చేసినా ప్రభుత్వాల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు.కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ వేటమల్లికార్జున, మర్రప్ప, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ భాస్కర్, కోటల మధు, శ్రీరాములు, గంగాధర్, కొండయ్య,యశోద,మల్లమ్మ, బాలు, మహేష్,అచ్చమ్మలు పాల్గొన్నారు.

సిఎంకు అండగా ఉంటాం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు సహకరిస్తే జీవితాంతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని వాల్మీకిసంఘం నాయకులు పేర్కొన్నారు. గత ఏడున్నర దశాబ్దకాలంగా వాల్మీకి బోయలు ఎదురు చూస్తున్న ఎస్‌టి రిజర్వేషన్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎంజగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం వాల్మీకిసంఘం నాయకులు దొడ్డిపల్లి ఆనంద్, బోయవీధి రాధకృష్ణ, పాకాల హరి, కట్టుబావి చలపతి, పెదరాయుడు నరసింహులు, బసినికొండ చలపతి, శివరాజ్, వెంకటస్వామిల ఆధ్వర్యంలో రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లి మండలాలు, మదనపల్లె పట్టణానికి చెందిన వాల్మీకిసంఘం కులపెద్దలు మహర్షి వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించారు. సిఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వారు మాట్లాడుతూ 2019 పాదయాత్రలో వాల్మీకిబోయల స్థితిగతులను గుర్తించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి వాల్మీకిబోయలు అండగా ఉంటారని, పార్లమెంట్‌లో ఆమోదం తెలిపేందుకు కూడా సహకరించి న్యాయం చేస్తే.. జీవితాంతం తోడుగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు బసప్ప, గంగిరెడ్డి, శంకర, సూరి, కార్తీక్, రాము, కనుగొండ శ్రీనివాసులు, బసినికొండ చలపతి, వెంకటస్వామి, శివరాజ్, గణేష్, కృష్ణ, వెంకటేష్, మోహన, రమణ, హరి, అధికసంఖ్యలో వాల్మీకిబోయ కులపెద్దలు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చడానికి వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర గిరిజన సమైక్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కోనేటి దివాకర్ రావు ఉత్తర్వులు మేరకు నేడు చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్‌జిఎస్ జిల్లా అధ్యక్షులు కిల్లారెడ్డిశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత శుక్రవారం అసెంబ్లీలో బోయ, వాల్మీకి కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చడానికి జిఒ నెంబర్ 52 ను తీసుకువచ్చి ఏకపక్ష నిర్ణయంతో బిల్లును తీర్మానం చేసి, పార్లమెంట్ కు పంపించడం జరిగిందని అన్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

క్రైం కార్నర్

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-ములకలచెరువు

భార్య వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ములకలచెరువులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు..స్థానిక మండల కేంద్రం ఉమాశంకర్ కాలనీకి చెందిన ఎస్.అక్బర్ బాషా, ఎస్.హుసేన్బీలు దంపతులు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం. అక్బర్‌బాషా స్థానికంగా ఉన్న బేకరీలో పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరి ఇంటికి సమీపంలో ఉన్న వై.వినోద్ కుమార్‌తో హుసేన్బీ కొంత కాలంగా చనువుగా ఉంటూ వివాహేతర సంబంధం పెట్టుకుందన్నారు. ఈ నెల 23న బుధవారం వీరిద్దరూ మాట్లాడుకుంటున్న సమయంలో చూసిన భర్త అక్బర్‌బాషా భార్యను మందలించాడు. ఈ విషయం తెలుసుకున్న వినోదకుమార్ అక్బర్‌బాషాతో గొడవపడ్డాడని తెఇపారు. గమనించిన చుట్టు పక్కల వారు ఇద్దరినీ మందలించి పంపివేశారు. ఇంతటితో ఆగని వినోద్‌కుమార్ రెచ్చిపోయి అక్బర్ బాషా ఇంటి వద్దకు వెళ్లి గొడవపెట్టుకున్నాడు. అవమానం తట్టుకోలేక మనస్తాపానికి గురైన అక్బర్‌బాషా(36) తన చావుకు వినోద్ కుమార్ కారణం అంటూ ఫేస్ బుక్ వీడియోను పోస్టు చేసి ఇంట్లో ఎవ్వరూ. లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆక్సర్ బాషా తండ్రి ఎస్.బాషా,ఎస్ఐ డీవై స్వామికి సమాచారం అందించారు. మృతదేహాన్ని పరిశీలించిన ఎస్ఎస్ఐ చుట్టు పక్కల వారిని విచారించారు. అనంతరం తండ్రి ఎస్.బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ఐ వెల్లడించారు. పోస్టుమార్గం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు.

వెలిగల్లు బ్యాక్‌వాటర్‌లో ఎద్దులబండి బోల్తా

రెండు ఎద్దులు మృతి

ప్రజాశక్తి-గాలివీడు

వెలిగల్లు ముంపు గ్రామం బ్యాక్ వాటర్ లో ఎద్దుల బండి బోల్తా పడి రెండెద్దులు మృత్యువాత పడ్డాయి. బాధితుని వివరాల మేరకు.. షేక్ మహబూబ్ సాబ్ అనే రైతు కూలీ పనుల నిమిత్తం తన రెండు ఎద్దుల టైరు బండితో బాడుగకు ఎరువుల బస్తాలతో వేసుకొని దింపి, తిరుగు ప్రయాణమై ఇంటికి వస్తున్న సందర్భంలో వెలిగల్లు బ్లాక్ వాటర్ అధికమయ్యాయని అన్నారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఎద్దుల బండి బోల్తాపడి ఎద్దులతో సమా నీళ్లలో మునిగిపోయామని అన్నారు. తాను ప్రాణాపాయం నుంచి బయపడ్డానని, పశువులకు మూదాడు కట్టి ఉండడం వల్ల నీరు తాగి ఎక్కువైపోయి శ్వాస అందక మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితమే రూ.1.30లక్షలతో సత్య సాయి జిల్లాలో ఎద్దులను కొనుక్కొని తీసుకొని వచ్చానని, బాడుగకు పోయి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడిందని విలపించారు. గ్రామస్తులు మృతి చెందిన ఎద్దులను చూసి మహబూబ్‌సాబ్‌ను ఓదార్చారు. కుటుంబ పోషణకు ఆసరాగా ఉన్న ఎద్దులు మృత్యువాత పడ్డాయని తమను ఆదుకునే వారు లేరన్నారు.పేదరికంతో ఉన్న తమకు బ్రతికేందుకు ఎటువంటి ఆసరా లేదన్నారు. ప్రభుత్వమే స్పందించి ఆదుకోవాలని కోరారు.

వెలిగల్లు బ్యాక్‌వాటర్‌లో మృతి చెందిన ఎద్దులు